

స్థానిక సంస్థల్లో ప్రజల మొగ్గు కాంగ్రెస్ వైపే.. 2


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 24 డిసెంబర్, 2025 | పేజీలు : 08




# నేడు దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** దివ్యాంగుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ముఖ్యంగా వారికోసం ఇదివరకే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ సొంతంగా కదలలేని దివ్యాంగుల కోసం మూడు చక్రాల సైకిల్ స్థానంలో బ్యాటరీ సహాయంతో నడిచే మూడు చక్రాల సైకిళ్లను ఇప్పించేందుకు చర్యలు తీసుకున్నారు.ఈసీఐఎల్ యాజమాన్యంతో మాట్లాడి జిల్లాలోని సుమారు 105 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్‌ను జిల్లా కలెక్టర్ ఇప్పిస్తున్నారు. ఈనెల 24న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని టీటీడీసీ వద్ద ఉన్న మహిళా ప్రాంగణంలో ఈసీఐఎల్ సిఎస్ఆర్ నిధుల సహాయంతో జిల్లాలోని 105 మంది దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్స్ ను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు, ఈసీఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రామస్వామి, ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణు బాబు, ఈసీఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, తదితరులు హాజరు

తరువాయి 2లో...



# బాలల హక్కులకు భంగం కలగొద్దు

## కమిషనర్ సుదర్శన్

**ప్రజాపక్షం/దేవరకొండ :**

బాలల హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని దేవరకొండ మునిసిపల్ కమిషనర్ సుదర్శన్ కోరారు. మంగళవారం పట్టణ స్థాయి బాలల పరిరక్షణ సమితి సమావేశం మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో బాలల పైన జరుగుతున్న ఆకృత్యాలు ఆరు రకాలుగా ఉన్నాయని అందులో బాల్య వివాహాలు, పిల్లలను అమ్మడం, దత్తత ఇవ్వడం వంటివి ఉన్నాయని అన్నారు. పిల్లలు గంజాయి, సిగరేట్, డ్రగ్స్ వంటి విషపూరితమైన పదార్థాలు సేకరించడం వంటివి ఉన్నాయని అన్నారు. అందుకోసం బాలల పరిరక్షణ సమితి విశిష్టంగా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా మునిసిపాలిటిలోని వార్డు కౌన్సిలర్లుఈ కార్యక్రమానికి చైర్మన్‌గా వ్యవహరించాలని తెలిపారు. మునిసిపల్ కౌన్సిలర్లు లేరు కాబట్టి వార్డ్ ఆఫీసర్లు విధిగా చైర్మన్‌గా వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్మన్ చింతా కృష్ణ, డిసిపివో గణేష్, సిడిపివో చంద్రకళ, ఎస్ఐ రాజు, ఎల్సీఇవో వెంకన్న, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి , డిసిపియు అంజలి, మెప్మా టిఎంసి జగమంతు, మునిసిపల్ సిబ్బంది, మెప్మా రిసోర్స్‌పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.




2

# జాతీయస్థాయిలో సత్తాచాటిన జయ విద్యార్థులు

రామానుజన్ గణిత ఒలంపియాడ్ ఫైనల్ లెవల్‌లో..



# అలైన్‌మెంట్ మార్పుల వెనుక భారీ అవినీతి..

## ఎయిమ్స్‌లో ఎమర్జెన్సీ మందులు లేకపోవడం దారుణం

## గతంలో రైతులకు బేడీలు వేసినందుకు క్షమించండి: కల్వకుంట్ల కవిత

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి :** రీజినల్ రింగ్ రోడ్, బస్వాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు

### బాధితుల పక్షాన జాగృతి పోరాటం!

తెలంగాణ జాగృతి అండగా ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించిన ఆమె, రాయగిరిలో నిర్వాసితులతో సమావేశమయ్యారు. అనంతరం బస్వాపూర్ రిజర్వాయర్ బాధితులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రాయగిరిలో ట్రిపుల్ఆర్

తరువాయి 2లో

# నేడు దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

కానున్నారు.జిల్లాలో సుమారు 55618 మంది దివ్యాంగులు ఉన్నట్లు అంచనా. వీరందరూ వివిధ వైకల్యాలతో బాధపడుతుండగా, అందులో కదలలేని వారిని గుర్తించి వారికి బ్యాటరీ సాయంతో నడిచే ట్రై సైకిల్ ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించారు. జిల్లాలోని పలువురు వికలాంగులకు వినికిడి యంత్రాలు, హ్యాండ్ స్టిక్స్, స్టాండ్స్ వంటి దివ్యాంగ పరికరాల ఆవశ్యకత ఎంతో ఉంది. వీటితోపాటు సీనియర్ సిటిజన్‌లకు సైతం స్టిక్స్, స్టాండ్లు అవసరం ఉంది. ఏది ఏమైనప్పటికీ జిల్లాలోని కొంతమంది దివ్యాంగులకైనా బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ ఇవ్వడం వల్ల వారి కాళ్ళపై వారు బతకడమే కాకుండా,కుటుంబాలకు తోడుగా నిలబడేందుకు ఆస్కారం ఉంది.

# స్థానిక సంస్థల్లో ప్రజల మొగ్గు కాంగ్రెస్ వైపే

## మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమం, అభివృద్ధికి చేస్తున్న కృషికి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైపే ఉన్నట్లు తేలిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ వెల్లడించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం పండితులచే ఆశీర్వచనం పొందిన ఆయనకు స్వామివారి చిత్రపటం లడ్డు ప్రసాదం ఆలయ ఈవో ఎస్.వెంకట్రావు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ప్రసాదించమని ఆయన కోరారు. తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల విద్యుత్ బిల్లు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయ్యాయని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీ అందించాలని కోరారు.

# బోడ అంతిమయాత్రలో సిపిఐ శ్రేణులు



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ అంతిమయాత్రలో సిపిఐ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు. దారి పొడవున పార్టీ శ్రేణులు సిపిఐ జెండాలతో పార్థీవదేహం వెంట నడిచారు. జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, వలిగొండ మండల సమితి పార్టీ సభ్యులు కొలపాక యాదయ్య, బొడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, మచ్చ లక్ష్మీనారాయణ, సోప్పరి వెంకటేశం, కనకపోయిన ఆంజనేయులు, ప్రజాసంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అలైన్‌మెంట్ మార్పుల వెనుక భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వాసితుల సమస్యలను ఉద్దేశించి కవిత మాట్లాడుతూ 'రాయగిరి ప్రజలు ఇప్పటికే అనేక ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేశారు. ఇప్పుడు మళ్ళీ వారి భూములను లాక్కోవడం అన్యాయం. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మూడు సార్లు మారడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి దాగి ఉంది. అప్పటి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు తమ భూములను కాపాడుకోవడం కోసం పేద రైతుల భూములను బలి చేశారు. గతంలో ఇక్కడి రైతులపై బేడీలు వేసినప్పుడు నేను ఏమీ చేయలేకపోయినందుకు క్షమాపణలు కోరుతున్నాను. ఆ విషయం నా దృష్టికి వచ్చి ఉంటే అప్పుడే పోరాడేదాన్ని. మరి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దుర్మార్గాన్ని కొనసాగిస్తుందా?' అని ప్రశ్నించారు. అలైన్మెంట్ మారుస్తామని హామీ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీలు తమ మాట నిలబెట్టుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

**ఎయిమ్స్‌పై నిర్లక్ష్యం ఎందుకు?**

బీబీనగర్ ఎయిమ్స్ పర్యటన సందర్భంగా అక్కడి సౌకర్యాల లేమిపై ఆమె మండిపడ్డారు. 'పట్టుబట్టి తెలంగాణకు ఎయిమ్స్ తెచ్చుకున్నాం. కానీ అక్కడ కనీసం అత్యవసర మందులు కూడా లేకపోవడం శోచనీయం. రూ.750 కోట్లు నిధులు ఉన్నా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్ జాప్యం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎయిమ్స్ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలి' అని అన్నారు.

**బస్వాపూర్ బాధితులకు అండగా..**

బస్వాపూర్ రిజర్వాయర్ వల్ల సర్వం కోల్పోయిన నిర్వాసితుల పరిస్థితి హృదయ విదారకంగా ఉందన్నారు. రిజర్వాయర్ రీడిజైనింగ్ వల్ల ప్రయోజనం ఉన్నప్పటికీ, స్థానిక గ్రామస్తులకు పరిహారం అందడంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న హామీ ఎటు పోయిందని నిలదీశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఇక్కడికి వచ్చి బాధితులతో మాట్లాడి, పెండింగ్లో ఉన్న పరిహారం, ఉద్యోగాల సమస్యను పరిష్కరించాలని కోరారు.

# అర్హత లేని వైద్యులను నియంత్రించాలి



## మిర్యాలగూడ ఐఎంఏ అధ్యక్షుడు అశ్వినికుమార్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** అర్హతకు మించి వైద్యం చేసే డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, మిర్యాలగూడలో అర్హతలేని వైద్యులను నియంత్రించాలని మిర్యాలగూడ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అశ్వినికుమార్, మాజీ అధ్యక్షుడు డాక్టర్ మాధవకుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ శేఖర్‌రెడ్డిలు కోరారు. మంగళవారం వాసంతి ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంబీబీఎస్ పూర్తి చేసిన తరువాత తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తరువాతనే ఆసుపత్రి ఏర్పాటు, ప్రాక్టీస్ చేయాలన్నారు. ఇటీవల మిర్యాలగూడ పట్టణంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీలు చేయగా తప్పుడు అర్హత వివరాలు ఆసుపత్రిలో బోర్డుపై ప్రదర్శించి అర్హతకు మించి వైద్యం చేస్తున్న విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఏదైనా ప్రాంతంలో ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్న సమయంలో సంబందిత డాక్టర్ సమర్పించిన పత్రాలను సమగ్రంగా పరిశీలించడంతోపాటు స్తానిక ఐఎంఏ కార్యవర్గంతో సంప్రదించి ఆసుపత్రి అనుమతులు ఇస్తే బాగుంటుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత వైద్యారోగ్యశాఖ అధికారులు అర్హత లేని వైద్యులపై నిరంతరం నిఘా పెట్టాలన్నారు. ఆసుపత్రుల్లో అర్హతల నేమ్ ప్లేట్ ప్రదర్శించాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు నిర్వహించేవారు డాక్టర్ అనే పదం వాడరాదని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వహిస్తూ కొందరు డాక్టర్లు పేరుతో కొనసాగుతున్నారని, వారిపై అధికారుల చర్యలు తప్పవన్నారు. సమావేశంలో మిర్యాలగూడ ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ జానకిరాములు, వైద్యులు జనార్ధన్‌రెడ్డి, సతీష్‌కుమార్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

## తిరుమలగిరి అశోక్



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడలో విచ్చలవిడిగా డాక్టర్లుగా చలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మిర్యాలగూడకు నిత్యం చుట్టుపక్కల గ్రామాల నుంచి అనారోగ్య సమస్యలతో పెద్ద సంఖ్యలో రోగులు మిర్యాలగూడ డాక్టర్లను సంప్రదిస్తూ ఉంటారని, ఇదే అదనుగా చేసుకోని కొంతమంది నకిలీ డాక్టర్లు, ఆర్‌ఎంపీలను అడ్డాగా చేసుకోని పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ఇలాంటి నకిలి డాక్టర్లపై వైద్యశాఖ కఠిన చర్యలు తీసుకోవడమే కాక ఐఎంఏ కూడా నకిలీ డాక్టర్లపై నిఘా ఉంచాలని ఆయన అన్నారు. కొంతమంది నకిలీ డాక్టర్లతో నిజమైన వైద్యులకు కూడా చెడ్డ పేరు వస్తుందన్నారు. కొంతమంది ఆసుపత్రి నిర్మించుకోని విజిటింగ్ డాక్టర్లతో వైద్యం చేయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ప్రభుత్వం వెంటనే నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనట్లయితే మిర్యాలగూడలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో దాసరాజుయరాజు, మురళీ యాదవ్‌లు ఉన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన జయ విద్యార్థులు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రామానుజన్ గణిత ఒలంపియాడ్ ఫైనల్ లెవల్‌లో సూర్యాపేట జయ ఐఐటి, ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తాను చాటారు. రామానుజన్ గణిత అకాడమీ రామచంద్రాపురం వారు నిర్వహించిన గణిత ఒలంపియాడ్ ఫైనల్ లెవల్‌లో 15 మంది విద్యార్థులు జాతీయ, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయవేణు గోపాల్ తెలిపారు. 8వ తరగతి నుండి డి కార్తీకేయ రెడ్డి ఆలిండియా మొదటి ర్యాంక్, 10వ తరగతి నుండి ఆర్ రోమ్యానంద్ మొదటి ర్యాంక్‌లు సాధించారు. 5వ తరగతి నుండి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ యం. హాశ్విత్‌రెడ్డి, రెండవ ర్యాంక్ బి జోష్ణవ్‌తేజ్, 6వ తరగతి నుండి బి వివేక్‌వర్ధన్ అనే విద్యార్థి మొదటి ర్యాంక్ సాధించగా, రెండవ ర్యాంక్ జి అభయ్, 7వ తరగతి నుండి జి.సాయిలోకేష్, వై.వీక్షణలు జిల్లా రెండవ ర్యాంక్ సాధించారు. 9వ తరగతి నుండి వై వీక్షణ, వి.గౌతమ్ జిల్లా మొదటి ర్యాంక్ సాధించగా, వి జయసూర్య రెండవ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. 10వ తరగతిలో వి వైష్ణవి, డి శ్రీహర్ష, ఆర్ విష్ణువర్ధన్, జి షశాంత్‌లు జిల్లా మొదటి ర్యాంక్‌లో నిలిచారు. రామానుజన్ గణిత ఫైనల్ విభాగంలో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థిని, విద్యార్థులను కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు అభినందించారు. ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జీవాలకు నట్టల నివారణ పంపిణీ



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మండలంలోని అన్ని గ్రామాల్లో గల గొర్రెలు, మేకలుకు ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిని కార్యక్రమం ఈనెల 23 నుంచి 31 వరకు ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు అందచేయడం జరుగుతుందని మిర్యాలగూడ మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎన్.దర్గారమాదేవి అన్నారు. కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలగడప, తుంగపాడు, నందిపాడు గ్రామాల్లోని 3325 జీవాలకు మందులు పంపిణి చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఇంద్రపల్లి కుమారి, బెదుదూరి వెంకట్‌రెడ్డి, మిర్యాలగూడ సహాయ సంచాలకులు డాక్టర్ శంకర్‌రావు, తుంగపాడు పశువైద్యాధికారి జ్ఞానేశ్వర్ ప్రసాద్, జేవీఓ కృష్ణ, ఎల్‌ఎస్‌ఏలు నాగరాజుయాదవ్, నాగేందర్, శ్రీకాంత్, వీఓలు అజార్, సుబాన, ఓఎస్‌లు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# పూసలపాడు రోడ్డు గుంతలమయం



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మండల పరిధిలోని కుక్కడం నుండి పూసలపాడు వెళ్లే దారిలో రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు,రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వాలు మారిన కానీ ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బురద మట్టితో రోడ్డు గుంతల మయం కావడంతో వాహనదారుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని కిందపడి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులను వెంటనే చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# కృష్ణానది పరిరక్షణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు

## శ్యామల నాగసినారెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కృష్ణానది పరిరక్షణ కొరకు అవసరమైన పరీక్షలు నిర్వహించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని పర్యావరణ స్వచ్ఛంద సంస్థల వేదిక అధ్యక్షులు శ్యామల నాగసినారెడ్డి అన్నారు. వేదిక ప్రతినిధి బృందం మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ ప్రజానీకానికి జీవాధారమైనటువంటి కృష్ణానదిని కాపాడుకోవాలన్నారు. వివిధ ప్రాంతాలలో గల ఫార్మ పరిశ్రమల వ్యర్థాలను నిబంధనలకు విరుద్ధంగా కృష్ణా నదిలోకి చేరవేస్తున్నందున కృష్ణానది నీరు కాలుష్యంతో కలుపితం అవుతున్నందున తాగునీటికి, సాగునీరు వినియోగానికి ఇబ్బందులు ఎదురవుతున్నందున వెంటనే తగిన చర్యలు చేపట్టాలని వినతి.తెలంగాణ రాష్ట్రంలో కృష్ణ గోదావరి మూసీ నదులు నిరంతరం ప్రజలకు సాగునీటికి, త్రాగునీటికి ప్రజల కు వ్యవసాయానికి ప్రధాన నీటి వనరులుగా ఉంటూ ప్రజల నీటి అవసరాలు తీర్చుతున్నారు.గత రెండు దశాబ్దాలుగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో గల ఫార్మా, కెమికల్ రసాయన పరిశ్రమల యజమాన్యాలు పర్యావరణ నిబంధనలు పాటించకపోవడంతో నేరుగా హుస్సేన్ సాగర్లోకి వివిధ నాళాల ద్వారా ఉప్పల్ చెరువులోకి చేరడం పటాన్చెరువు వ్యర్థాల శుద్ధి కేంద్రం ద్వారా నేరుగా అంటర్ఫేట్ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా పూర్తిస్థాయిలో శుద్ధి చేయకుండానే నాలాలలోకి వదిలివేయడంతో నేరుగా మూసి లోకి చేరడంతో కలుషితం జరుగుతున్నాయి అని పెర్కోన్నారు. దాంతో గత రెండు దశాబ్దాలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు ముఖ్యంగా మూసి పరివాహ ప్రాంత ప్రజలు కాలుష్య సమస్యలతో తీవ్ర అనారోగ్య ఇబ్బందులతో పాటు పెట్టుబడులు పెట్టి పండించిన పంటలు ప్రజలు కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటూ నిత్యం నరకం చూస్తున్నారు దాంతో మూసి కాలుష్య కాసారంగా నూరిందని తెలిపారు. కార్యక్రమంలో పీఎల్‌ఎన్ రావు సునందరెడ్డి అంజయ్యలు ఉన్నారు.

## గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ



ప్రజాపక్షం/మాడులపల్లి : మండల కేంద్రంలో పశు సంవర్ధక శాఖ వైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా గొర్రెలు, మేకలలో నట్టల నివారణ మందులు తాగించారు. ఈ ఉచిత నట్టల నివారణ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా సర్పంచ్ అర్రూరి నరేష్, ఉప సర్పంచ్ మల్లేపల్లి వెంకన్న హాజరయ్యారు. అనంతరం పశు సంవర్ధక శాఖ డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ నట్టల నివారణ మందుల పంపిణీ ఈనెల ఆఖరి వరకు ఉంటుంది మండలంలోని గొర్రెలు, మేకల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాపరులు ఊరబండి శ్రవణ్ కుమార్, లెంకల సైదులు, జాల మారయ్య, లింగమ్మ, సంపంగి లింగయ్య, కునుకుంట్ల గంగరాజు, జాల నాగరాజు, ఊరబండి రాములు తదితరులు పాల్గొన్నారు.

## బోరు వేయించిన సర్పంచ్ రాజు



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల పరిధిలోని కేశ్యతండా గ్రామ సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన రెండవ రోజు నుండే గ్రామ సమస్యలపై దృష్టి సారించారు. కేశ్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని జోగ్యతండాలో తండా ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గత ఎన్నికల ప్రచారంలో తన దృష్టికి తీసుకువచ్చారని వారికి ఇచ్చిన హామీ మేరకు మంగళవారం బోరు వేయించినట్లు తెలిపారు. ఇచ్చిన హామీని సర్పంచ్ పదవి చేపట్టిన రెండవ రోజే నెరవేర్చడంతో జోగ్యతండా ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కేశ్యతండా పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, ఉప సర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు జగన్, బాలు, హనుమ, తిరుపతి, దేవు, వస్త్రాం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరిస్తా



### సర్పంచ్ కేతిపల్లి నర్సయ్య

ప్రజాపక్షం/గరిడేపల్లి: ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని పరెడ్డిగూడెం నూతన సర్పంచ్ కేతిపల్లి నర్సయ్య అన్నారు. సోమవారం సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిరోజు ఉదయం రోజుకో వార్డులో తిరుగుతూ ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా నడుచుకుంటూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను, ఫించన్లు అందించడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిడికిలి ఎత్తి పోరాడితేనే హక్కుల సాధన

### మోటకొండూర్ భూ నిర్వాసితులకు అండగా తెలంగాణ జన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



ప్రజాపక్షం/మోటకొండూర్ : 'పిడికిలి ఎత్తి పోరాడితేనే మన హక్కులను సాధించుకోగలం అని తెలంగాణ జన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. మంగళవారం మోటకొండూర్ మండల కేంద్రంలో జన జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఆమె ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడిన ముఖ్యాంశాలు పేదలకు పట్టాల కోసం పోరాటం మోటకొండూర్ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 950లో గల ప్రభుత్వ భూమిలో సుమారు 600 మంది పేదలు ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నారని, గతంలో టీడీపీ, టీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు మారినా పేదలకు పట్టాలు ఇవ్వలేదని ఆమె విమర్శించారు. తక్షణమే ఆ భూములకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ వైఫల్యాలపై ధ్వజం..**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని కవిత ఆరోపించారు. రూ.4,000 పెన్షన్, మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటి వాగ్దానాలు అటకెక్కాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినప్పటికీ, ప్రజల సమస్యల కోసం తాను పోరాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికే ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నానని, ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందు మోటకొండూర్ చేరుకున్న కవితకు ప్రజలు, మహిళలు డప్పు చప్పుళ్లు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఎత్తని గణేష్, మోటకొండూరు తాజా మాజీ సర్పంచ్ శ్రీలత కొల్లూరి వెంకటేశ్, స్వామి అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : మీ డబ్బు మీ హక్కు అనే కార్యక్రమంలో క్లైమ్ చేసుకొని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన శిభిరాన్ని డిసెంబర్ 31 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపినట్లు లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ మల్లెల వెంకట నాగప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా క్లైమ్ చేసుకోని బ్యాంక్ పొదుపులు, షేర్లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్స్, భీమా తదితరాలను క్లైమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో ఎంసిఏ, ఆర్‌బిఐ, ఎస్ఇబిఐ, ఐఆర్‌డిఏ, పిఎఫ్ఆర్‌డిఏ బ్యాంకులు ఉమ్మడిగా శిభిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం సూర్యాపేట పట్టణంలోని పిఎస్ఆర్ సెంటర్, పాత ఏటిఓ ఆఫ్ ఆఫీస్‌లో శిభిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. బ్యాంకుల్లో 10 సంవత్సరములకు పైగా క్లైమ్ చేసుకొని డిపాజిట్ల వివరాలు ఆర్‌బిఐ ఉద్గం వైబ్సైట్ ద్వారా పొందవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జట్టుకు ఎంపికైన కెఆర్ఆర్ కళాశాల విద్యార్థి

ప్రజాపక్షం/కోదాడ: కోదాడ పట్టణంలోని కెఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో బికాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి డి.శ్రావణ్‌కుమార్ సోమవారం మహాత్మాగాంధీ యూనివర్శిటిలో నిర్వహించిన అనుబంధ డిగ్రీ కళాశాలల క్రీడా పోటీలో భాగంగా షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబర్చి యూనివర్శటి జట్టుకు ఎంపికయ్యాడు. ఆయన యూనివర్శిటి జట్టు తరుపున 2026 సంవత్సరం జనవరి 3 నుండి 6వ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గుంటూరులోని కెఎల్ యూనివర్శిటిలో నిర్వహించే ఇంటర్ యూనివర్శిటిలో మెన్స్ టోర్నమెంట్‌లో పాల్గొనన్నట్లు తెలిపారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో



డి.శ్రావణ్‌కుమార్‌ను కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ చందా అప్పారావు, పిడి పి.ప్రాన్సిస్, అధ్యాపకులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సైదిరెడ్డి, నాగిరెడ్డి, ఎస్ఎం రఫీ, వెంకటేశ్వరరెడ్డి, సైదులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతు

ప్రజాపక్షం/కోదాడ: దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతు అని పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు మార్కేండేయ అన్నారు. మంగళవారం జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో రైతు దినోత్సవం సందర్భంగా వెంకట్రాంపురం గ్రామ రైతు ధనమూర్తి ని ఎన్‌జిసి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. భారతదేశంలో వ్యవసాయ సంస్కరణల న్యాయవాది, రైతు బాంధవుడు, భారత మాజీ ప్రధాని స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా కిసాన్ దివస్, జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలకు అన్నం పెడుతున్న అన్నదాతలు, రైతులను గౌరవించుకోవడం, సన్మానించడం, రైతుకు ప్రోత్సాహకరంగా ఉంటుందని అన్నారు. సన్మాన గ్రహీత రైతు ధనమూర్తి మాట్లాడుతూ రైతులు మట్టిని దైవంగా భావించి పంటలను ప్రాణంగా ప్రేమిస్తారని, చెమటతో ఎండ వాన చలికి




తట్టుకుని పంటలు పండించి ప్రజలకు అన్నం పెడుతారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిసి నిర్వాహకులు శ్రీనివాసరావు, ఎకో క్లబ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు లింగయ్య, పాండురంగచారి, ఖాజామియా, వేణుకుమార్ పాల్గొన్నారు.

## సుదర్శన్‌కి సంతాపం తెలిపిన వాకిటి

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండలం వెంకటాపురం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ మరణ వార్త తెలుసుకొని వారి పార్థివ దేవానికి డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి పద్మా అనంతరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సుదర్శన్ కమ్యూనిస్టు భావాలు కలిగిన మహా నాయకుడని అతడు నిరంతరం ప్రజా సేవ చేసే నాయకుడిగా మండల ప్రజల మన్నలను పొందిన నాయకుడు అన్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు మాజీ మచ్చగిరి లక్ష్మీ నరసింహ చైర్మన్ సామరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాలనీని సందర్శించిన సర్పంచ్ గురవయ్య

ప్రజాపక్షం/మునగాల: నూతన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామంలోని ఇందిరమ్మ కాలనీని మంగళవారం చల్లా గురవయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో వార్డులలోని వీధులలో గుంతలు, కంపచెట్లు లేకుండా చేస్తానని అన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆయన వెంట ఉప సర్పంచ్ వేనేపల్లి శైలజ రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి శ్వేత, వార్డు మెంబర్లు వట్టె లింగరాజు, నాయకులు ఎస్‌కె రంజాన్, గోలి పూర్ణశంకర్, రెడ్డిపల్లి ముత్తయ్య, తిరగమళ్ల ప్రసాద్, జెక్కి సైదులు, అంగోతు పవన్, సురేష్‌నాయక్, రాయిరాల సుమన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందు పంపిణీ



ప్రజాపక్షం/గరిడేపల్లి: రైతులు పశువులకు నట్టల నివారణ మందులను తాపించాలని గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, పశువైద్యాధికారి బి.రవిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గొర్రెల, మేకల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం 340 గొర్రెలకు, 236 మేకలకు నట్టల నివారణ మందులు తాపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంజయ్య, గంగయ్య, వెంకన్న, పిట్ట పున్నయ్య, రామకృష్ణ, నవీన్, సిబ్బంది ఉపేందర్‌రావు, జవహర్‌లాల్, గోపాలమిత్రలు వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, గోపి పాల్గొన్నారు.

## ఘనంగా సెమి క్రిస్మస్



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో మంగళవారం సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పోసాని రమణరావు మాట్లాడుతూ భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే అన్ని పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడానికి పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్‌సాగర్, నాగ మల్లేశ్వరి, సంధ్య, ప్రియాంక, మమత, నందిని, శ్రీకళ, లక్ష్మి, గోవర్ధన్, మమత, తేజస్వి పాల్గొన్నారు.



## బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే వినతి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** హైదరాబాదులోనీ సెక్రటేరియట్ యందు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మరియు ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి నాగారం మండలం వర్ధమానుకోట గ్రామం బిక్కెరు వాగు పై అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామం వరకు బ్రిడ్జిని నిర్మించాలని, ఇది సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాల, ప్రజలకు, సౌకర్యంగా ప్రయాణించడానికి ఉంటుందని బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి పత్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు అందజేశారు.

## మహాత్మాగాంధీ పేరును తొలగించడంపై నిరసన



**ప్రజాపక్షం/చివ్వేంల :** ఉపాధి హామీ చట్టంలో ఉన్న మహాత్మా గాంధీ పేరును తొలగించి విబిజి రాంజీగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని వ్యతిరేకిస్తూ చివ్వేంల సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో బిల్ పేపర్లను తగులబెట్టి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఇట్టమల్ల స్టాలిన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరు తొలగింపుతోనే ఈ ప్రభుత్వం ఆగదని భారతదేశం పేరును కూడా రామ్ భూ మిగా మార్చే ప్రమాదం లేకపోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొండేటి ఏసు, ఏర్పుల నాగరాజు, ఏర్పుల వీరయ్య, బచ్చలి నాగరాజు, కత్తుల రమేష్ పాల్గొన్నారు.

## కమలాకర్ కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/కోదాడ:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన గుడిబండ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ కుటుంబ సభ్యులైన తల్లి, సొదరీలకు మానవత్వ దృక్పదంతో గుడిబండ గ్రామానికి చెందిన పోలీస్‌శాఖ హోదాలో ఉన్నటువంటి మొట్ట మొదటి ఎస్ఐ, రిటైర్డ్ ఎస్ఐ పులి వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమారి, ఎస్‌కె మదార్‌సాబ్, కాలే తిరపయ్య, ఉదర వెంకటేశ్వర్లు ద్వారా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పులి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసుల అండ

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని గుడిబండ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ కుటుంబానికి పోలీస్ శాఖ మానవత్వంతో అండగా నిలిచింది. కమలాకర్ కుటుంబ సభ్యులైన తల్లి, సోదరికి గుడిబండ గ్రామంలోని పోలీస్ శాఖకు చెందిన వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు తమవంతు సహాయంగా రూ.65వేల నగదును మంగళవారం అందజేశారు. ఈ నగదు సహాయాన్ని గ్రామ మొట్ట మొదటి ఎస్ఐ (రిటైర్డ్) పులి వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమారి, ఎస్‌కె మదర్‌సాబ్, కాలతిరిపి తిరుపయ్య, ఊదర వెంకటరత్నంల చేతుల మీదుగా కమలాకర్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎస్ఐ పులి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో పోలీసు శాఖకు చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ఎలాంటి ఆపదలు, అవసరాలు ఎదురైనా పోలీస్ అధికారులందరూ ఐక్యంగా నిలబడి సేవ చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కమలాకర్



కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పోలీస్ శాఖ పరంగా రావల్సిన అన్ని బెనిఫిట్లు త్వరితగతిన అందేలా జిల్లా ఎస్‌పిని కలిసి కుటుంబ పరిస్థితిని తనవంతుగా వివరించి సహకారం అందిస్తానని తెలిపారు. నగదు సహాయం చేసిన పోలీసు సిబ్బందికి పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పారు. క్లిష్ట సమయంలో పోలీసు శాఖ తమకు అండగా నిలవడం మరువలేనిదని కుటుంబ సభ్యులు భావోద్వేగంగా పేర్కొన్నారు.

# చిలుకూరు ఎస్ఐ సురేష్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** కర్ల రాజేష్ లాకప్‌డెత్ కేసులో ప్రధాన నింధితుడు అయినటువంటి చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డిపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు రాకేష్ కుమార్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మండల ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేష్‌ను చిత్రహింసలకు పాల్పడి ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులందరి మీద హత్యా నేరం మోపాలని, ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి కేసు పెట్టి వారిని సస్పెండ్ చేసి విధుల నుంచి తొలగించాలన్నారు. ప్రధాన నింధితుడు ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా సిఐని సస్పెండ్ చేసినా, ఇంకెవరిని సస్పెండ్ చేసినా అది న్యాయం కాదని దానిని సమాజం అంగీకరించదన్నారు. ఎస్ఐని సస్పెండ్ చేయకుండా ఈ కేసులో రెండవ ముద్దాయిగా పేర్కొంటూ సిఐని మాత్రమే సస్పెండ్ చేయడం సరి కాదన్నారు. ఎస్ఐపై చర్యలు తీసుకోకపోతే స్థానిక కోదాడ ఎమ్మెల్యేనే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కర్ల రాజేష్ మృతికి కారణమైన వారు ఎవరైనా కుల, మతాలు చూడకుండా సస్పెండ్ చేసి, రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింత్రియాల బాలచంద్రుడు, దేవపంగు ఆరోను, చిలక యేసు, గోపి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గొర్ల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గొర్రెల నట్టల మందును గొర్లపెంపకం దారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గడ్డం మొగిలి ఇంటి వద్ద ప్రాంతీయ పశువైద్యశాల డాక్టర్ దుగ్యాల శేషగిరి బృందంచే గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను త్రాగించే కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించి, ముందుగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో మొక్కలు నాటి పరిపాలనను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నర్సరీలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన అన్నాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలని సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గొర్రెల పెంపకందారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి నాలుగు దఫాలు జీవాల పెంపకందారులు తమ జీవాలకు నట్టల వేస్తారు కావున గొర్లపెంపకం



దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు డబ్బులకు మందులు కొనుక్కొచ్చి నష్టపోవద్దని ప్రభుత్వం అందించిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మృతుడి కుటుంబానికి సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని కాముని గూడెంకు చెందిన నోముల మల్లయ్య గౌడ్ కుమారుడు నోముల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లుగీతా కార్మిక సంఘం (కేజీ కేఎస్) మండల అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ 50 కేజీలు, నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు, కంచలగుంటి గౌడ యూత్ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి బోడిగె వెంకన్న గౌడ్, కోశాధికారి రంగ స్వామి గౌడ్, డైరెక్టర్‌లు బూడిది నాగరాజు గౌడ్, లోడి శ్రీనివాస్, పంజాల కృష్ణమూర్తి, నాతి బాలారాజ్ గౌడ్, మాజీ అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్, వార్డు సభ్యులు లోడి శ్రీనివాస్, బూడిద శేఖర్, గౌడ సంఘం నాయకులు పోతగాని మల్లేష్, లోడి చిన పెంటయ్య, లోడి మధు, లోడి పర్శరాములు, చిత్తర్ల అనిల్, మాద మల్లయ్య, లోడి మల్లయ్య, పంజాల చంద్రయ్య, లోడి బిక్షపతి, లోడి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీటీమ్ ఎస్ఐ మల్లేశం అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఎంఎస్ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కళాశాలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఇతరులకు బ్యాంకు ఖాతా, ఎటిఎం, ఓటిపి వివరాలు తెలపవద్దన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సామాజాన్ని మెరుగుపర్చుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించవద్దని అన్నారు. అనంతరం పోలీస్ కళాబృందం వారు సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి సిఇవో శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ప్రసాద్, కోదాడ షీటీం మహిళ హెడ్‌కానిస్టేబుల్ కవిత, సాయిజ్యోతి, నరేంద్రబాబు, గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, సత్యం విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవిందమాల మండలపూజ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీవేంకటేశ్వర స్వామి వారి గోవిందమాల మండల దీక్షను స్వీకరించిన గోవింద స్వాముల ఆధ్వర్యంలో స్వామి వారికి అష్టోత్తర శత కలశాభిషేకం ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్‌చక్రవర్తుల వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయం మారమోగ్రింది. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల పూలతో అలంకరణ చేశారు. స్వామివారికి పట్టు వస్త్రాలను అలంకరించి అష్టోత్తర శతనామాలతో అర్చనలు నిర్వహించగా మంగళహారతులు మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారిని ఆరాధించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందమాల భక్త బృందం, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు గుడ్లు, పండ్లు పంపిణీ

**ప్రజాపక్షం/ఆత్మకూరు (యం):** మండల కేంద్రంలోని క్రీడాకారులకు మంగళవారం గ్రామానికి చెందిన ఎలిమినేటి బుచ్చయ్య లక్ష్మి ల కూతురు స్వప్న మూడవ వర్ధంతి సందర్భంగా క్రీడాకారులకు గుడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు దొంతర బోయిన మురళీకృష్ణ, జర్నలిస్ట్ యూనియన్ మండలాధ్యక్షుడు ఎలిమినేటి నగేష్, నేతాజీ యువజన మండలి మాజీ కార్యదర్శి ఎలిమినేటి మురళి, సూర్య ఉప్పలయ్య, కిరణ్, బాబు, నవీన్, క్రాంతి, రాము, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.



## టైక్వాండోలో ప్రతిభ చాటిన సన్‌షైన్ విద్యార్థి వెంకటసాయి



**ప్రజాపక్షం/చండూరు:** టైక్వాండోలో బ్లాక్ బెల్ట్ టెస్ట్ నేషనల్ సెమినార్ లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి సెమినార్ బెస్ట్ పార్టిసిపెంట్ అవార్డు పొందిన వెంకట సాయిని సన్‌సన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న అభినందించి మెమెంటోను బహుకరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ ఇండియన్ ఒలంపిక్ టైక్వాండో కమిటీ అడ్వైజర్ ఐన లి యాంగ్ యుంగ్ సమక్షంలో వెంకటసాయి విద్యార్థి ప్రతిభ కనబర్చడం గొప్ప విషయమన్నారు. టైక్వాండో ద్వార దేహదారుఢ్యం మానసిక సంసిద్ధతను పెంపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుష్మా ,ప్రిన్సిపాల్ రవికాంత్, వినయ్ ,లతీఫ్ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## బుద్ధవనం సందర్శించిన గుంటూరు న్యాయమూర్తి



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్‌లోని ప్రపంచ ప్రఖ్యాత బుద్ధవనంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గుంటూరు జిల్లా కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ ఇశ్రత్ సోమవారం రాత్రి కుటుంబ సమేతంగా సందర్శించారు.ఈసందర్భంగా న్యాయమూర్తికి బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం ప్రాముఖ్యత, బౌద్ధ వారసత్వం, నిర్మాణ విశిష్టతలు తదితర వివరాలను సమగ్రంగా వివరించారు.అనంతరం బుద్ధవనం చరిత్ర, అభివృద్ధి అంశాలను ప్రతిబింబించే లఘు చిత్రాన్ని న్యాయమూర్తి కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు.బౌద్ధ ధర్మ సందేశాలను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా రూపుదిద్దుకున్న బుద్ధవనం ప్రశాంత వాతావరణం, శిల్పకళ న్యాయమూర్తిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ఘనంగా గణిత దినోత్సవం



**ప్రజాపక్షం/నల్లగొండ(నకిరేకల్):** మనిషి జీవితంలో గణిత భావనలను అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గణితం అంటే ఎవరూ భయపడకూడదని, వ్యక్తి జీవితంలో గణితం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని తాటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న అన్నారు. పాఠశాలలో జరిగిన గణిత దినోత్సవం లో భాగంగా విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ సమాజంలో ప్రతి రంగానికి గణితం మూల స్తంభం వంటిది అన్నారు. ఇంజనీరింగ్ కంప్యూటర్ మొదలైన ఆధునిక సాంకేతిక రంగాలే కాక వ్యాపారం మొదలైన రంగాలలో గణితం ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల గణితం ఉపాధ్యాయులు మార్త రాములు ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితంలో క్విజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య మోసంగి హరిశ్చంద్ర, డాక్టర్ సాగర్ల సత్తయ్య, లొట్లపల్లి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి భూమి కేటాయింపు



**ప్రజాపక్షం/తిరుమలగిరిసాగర్:** మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని తిరుమలగిరి సాగర్ మండల కేంద్రం లోని ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయ సముదాయం నిర్మాణానికి భూమి కేటాయింపునకు జిల్లా యంత్రాంగం అనుమతి ఇచ్చింది అని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కాలనీ స్థల భూమిని పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ మార్కెట్ యార్డు పరిధిలో ఉన్న సర్వే నంబర్ 756లోని 4 ఎకరాల భూమిని ప్రభుత్వ కార్యాలయ పనుల కోసం వినియోగించనున్నారు.వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఈ భూమిని కేటాయించగా,భూమి నియంత్రణ ఏఎంసీ హాలియా పరిధిలో ఉంది. భూభారతి,సబ్ రిజిస్ట్రార్ రేట్ల ప్రకారం ఎకరాకు రూ.2.70 లక్షలుగా నిర్ణయించగా మొత్తం భూమి విలువ రూ.10.80 లక్షలుగా లెక్కించారు.ఈభూమి కొనుగోలుకు అవసరమైన మొత్తాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నిధుల నుంచి వినియోగించుకునేందుకు జిల్లా కలెక్టర్ అనుమతి మంజూరు చేశారు. ఈమొత్తాన్ని ఏఎంసీ హాలియా ఖాతాలో జమ చేసి,అనంతరం భూమిని స్వాధీనం చేసుకుని జిల్లా కలెక్టర్‌కు అప్పగించనున్నారు.ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయ సముదాయం నిర్మాణంతో ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు. గతంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జేవిరెడ్డి మండల ప్రభుత్వ కార్యాలయాల కోసం కృషి చేసి ఇట్టి భూమిని పరిశీలన చేసి జీవోను తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ, సైదులు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, ఆంగోత్ పాండు నాయక్, శాగం మంగమ్మ,తాసిల్దార్ అనిల్ కుమార్,మార్కెట్ కమిటీ సూపర్వైజర్ అబ్దుల్ ఖలీల్, ముని, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కోల్పోయిన వారికి అహంకారం తగ్గలేదు



**ప్రజాపక్షం/నలగొండ :** అధికారం లేనప్పుడు మాత్రమే కెసిఆర్,హరీష్ రావు కేటీఆర్‌లకు కృష్ణా జలాలు గుర్తుకు వస్తాయని, అధికారం కోల్పోయిన వారికి అహంకారం తగ్గలేదని నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మండిపడ్డారు.మంగళవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన అవాకులు చవాకులు,చూస్తే కాంగ్రెస్ నాయకులకు ఆవేశం వస్తుందని అన్నారు.వారు చేసిన వ్యాఖ్యలు ఎటువంటి వాస్తవం లేదని అన్నారు. ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టిన ఇంకా సిగ్గు రాలేదని కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌కె పరిమితం చేసింది రేవంత్ రెడ్డి కాదా అని నిలదీశారు.సిగ్గు లజ్జా లేకుండా నేడు కృష్ణ జలాలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని టిఆర్ఎస్ నేతలు 299 టీఎంసీలకు సంతకం పెట్టింది నీ అయ్యా కేసీఆర్ కాదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. జిల్లా మంత్రులైన ఉత్తంకుమార్ రెడ్డి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, నాయకత్వంలో జిల్లా సశ్యామలం అవుతుందని అన్నారు.సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ బిజెపితో పొత్తు పెట్టుకుని పోటీ చేసి సిగ్గు లేకుండా మళ్లీ మాట్లాడుతున్నారని ఏద్దేవ చేశారు. సర్పంచ్ ఎన్నికలలో 60 శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని మొన్న జరిగిన, కంటోన్మెంట్ జూబ్లీహిల్స్ ఎన్నికలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం చూపి విజయాన్ని అందించాలని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కన్నారావు,ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి,బీసీసెల్ జిల్లా అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్,చింతమల్ల వెంకటయ్య,పుట్ట వెంకన్న గౌడ్, తిరుమలేష్ శివ గౌడ్,నరేష్,కర్నాటి మచ్చగిరి,వేణు,సైదులు తదితరులు ఉన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన రోగికి ప్రాణం పోసిన వైద్యులు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఓ మహిళా రోగి ప్రాణాలను అత్యంత అరుదైన చికిత్సతో సాహసోపేతమైన వైద్యంతో కాపాడిన ఘనత హైద్రాబాద్‌లోని మలక్‌పేట గల యశోద ఆసుపత్రి సిబ్బందికి దక్కింది. మలక్‌పేట యశోద వైద్యులు ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ సురిశెట్టి భరత్‌కుమార్, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టు డాక్టర్ కామేపల్లి హరికిషోర్ బృందం మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చికిత్స తీరును వివరించారు. జిల్లాలోని తిప్పర్తి మండలం మామిడాలకు చెందిన చల్లా సునీత ఇటీవల తీవ్రమైన బ్రెయిన్ స్ట్రోక్‌తో తలనొప్పి, కుడిచేయి స్పర్శ కోల్పోవడం లాంటి సమస్యలతో యశోద ఆసుపత్రిలో చేరగా పరిస్తితి తీవ్రతరం అర్ధం చేసుకున్న వైద్యులు పలు రకాల పరీక్షలు చేసి ఎంసీఏ మూడు సెగ్మెంట్లు బ్లాక్ కావడం గుర్తించారు. వెంటనే మెకానికల్ థ్రాంబెక్టమి, 24గంటల టిరోఫిబాస్ ఇన్ఫ్యూషన్,హైడోస్ స్టాటిస్ వంటి క్రిటికల్ కేర్ చికిత్స అత్యంత క్లిష్టతరమైన పరిస్థితుల్లో కూడా ప్రాణాలను నిలబెట్టే యశోద ఆసుపత్రుల అత్యుత్తమైన వైద్య సేవలకు ఈ సంఘటన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. తమ ఆసుపత్రిలో ఉన్న అధునాతన సౌకర్యాలు, సమర్ధవంతమైన వైద్య బృందంతో ఎలాంటి క్లిష్టతరమైన వ్యాదులైన సమర్ధవంతంగా ఎదురొకని రోగి ప్రాణాలను నిలబెట్టామని ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌చిదురలు తెలిపారు. అకస్మాత్తుగా వచ్చిన బ్రెయిన్ స్ట్రోక్‌తో చావుఅంచుల వరకు వెళ్లిన తనను అధునాతన వైద్య సౌకర్యంతో తిరిగి మామూలు స్థితికి తీసుకొచ్చిన యశోద ఆసుపత్రి వైద్య బృందానికి చల్లా సునీత దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వాసుకిరణ్ రెడ్డి తదిరతులు పాల్గొన్నారు.

## హౌస్ అఫ్ ప్రేయర్ చర్చ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకోని సోమవారం రాత్రి నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్‌లో గల హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్వాయర్ టీం ప్రత్యేక క్రీస్తు గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎస్‌పి రమేష్ హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ లోక రక్షణ కోసం క్రీస్తు జన్మించి ప్రతి ఒక్కరు మంచి మార్గంలో ప్రయనించాలని బోధనలు చేశారని తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం పాస్టర్ పీఆర్ దేవిడ్ క్రీస్తు యొక్క జీవన విధానాన్ని,క్రీస్తు చేసిన కార్యాలను బోధించారు.ప్రజలంతా క్రీస్తు చూపిన మార్గంలో ప్రయాణించి తమ జీవితాలను శాంతి సమాధానాలతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పున్న గణేష్,పాస్టర్స్ పిఆర్ సుందర్,వినోద్ కుమార్,బందేల డానియల్, విజయ్ కుమార్, జాన్, శ్రీహరి, డాని, వెంకటయ్య, ప్రవీణ్ కుమార్, మేషక్, సిస్టర్ సిల్వియా తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎంపిడి వంశీధర్



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** జిల్లాలోని మాడుగు లపల్లి మండల గ్రామపంచాయతీలలో ఎన్నికలు సజావుగా జరిగిన సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారికి,కొత్తగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి కార్తీక్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/చండూరు:** ఆశా వర్కర్లకు నెలకు కనీస వేతనం 18వేలు రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకుడు జేరిపోతుల ధనుంజయ్య గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం చండూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఆశా వర్కర్లకు ప్రభుత్వం అనేక విధాలుగా పని భారం మోపుతూ వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఆశా వర్కర్ల పని భారాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి నెలకు కనీస వేతనం 18వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర ,రాష్ట్రా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టిమల్ల లింగయ్య, కట్ట పద్మ, లలిత, నీల జ్యోతి, వరలక్ష్మి , నాగమణి, పరమేశ్వరీ, కారింగు జ్యోతి, జయమ్మ, వేదవతి, లక్ష్మి సుమలత, భాగ్యలక్ష్మి , రేణుక ,రోజ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామాగ్రి బహుకరణ



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మండలంలోని ఆగా మోత్కూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం బొల్లెపల్లి లింగయ్య, లింగమ్మ గారి తరుపున వారి కుమారులు వెంకన్న, సురేష్‌లు విద్యార్థులకు బెల్టు, టై, ఐడీ కార్డు, పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు బహుకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అండెం రేణుక యాదయ్య, ఉప సర్పంచ్ బొడ్డు రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ దాతలను సన్మానించారు.భవిష్యత్ లో మరింత మంది దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థులకు సహకరించాలని కోరారు.

## సర్పంచ్ రమాదేవికి కేటిఆర్ సన్మానం

**ప్రజాపక్షం/దేవరకొండ:** తెలుగుపల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ చాట్ల రమాదేవి రాములును మంగళవారం రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్‌ల చేతుల మీదుగా నల్గొండలో శాలువా, మెమోంటోతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# బోడ సుదర్శన్ మృతి సిపిఐకి తీరని లోటు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ మృతి సిపిఐకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. విద్యార్థి నాయకుడిగా తన ప్రస్థానం మొదలై ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యునిగా అంచలంచలుగా ఎదిగిన నాయకుడని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలు నిర్వహించిన నాయకుడు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో ఆయన నివాసంలోని సుదర్శన్ పార్థివదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, పగిళ్ల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



**భువనగిరి:**భారత కమ్యూనిస్టు పార్టీయాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ ఆకస్మిక మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని, అయన ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ అన్నారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో బోడ సుదర్శన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ:** వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కామ్రేడ్ బోడ సుదర్శన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సుదర్శన్ చేసిన సేవలు వ్యక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, బత్తిని సత్యనారాయణ, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు సాయిని యాదగిరి, తెలంగాణ ఉద్యమ నాయకులు శీలం స్వామి, సిపిఎం నాయకులు వార్డు మెంబర్ కుర శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి సాల్వాది రవీందర్, బొడిగె సుదర్శన్, కనకబోయిన ఆంజనేయులు, కొండూరు సత్తయ్య, నానంచర్ల వెంకటేశం, చొప్పరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అందరి ఆకలి తీర్చే వాడే రైతు

**ప్రజాపక్షం/బిబినగర్:** రైతు పండించిన పంటతోనే సమాజంలోని అందరి ఆకలి తీరుతుందని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాంటెస్సోరి ఉన్నత పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన దేశం వ్యవసాయ ప్రాధాన్యత గల దేశమని, ఆర్థిక వ్యవస్థలో రైతు పాత్ర అత్యంత కీలకమైందని రైతే రాజని మనం అంటాం. రైతు 24 గంటలు కష్ట పడి పండించిన పంట ప్రతి ఒక్కరి ఆకలి తీరుస్తుందని ఆయన తెలియజేశారు. మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వ్యవసాయ రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చామని, మన రాష్ట్రంలో పండించే పంట వరి పంట అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోలి నర్సింహారెడ్డి. వార్డు సభ్యులు మంగా అశోక్, ఆకుల రాజ్యలక్ష్మి, సోమశివ, నెల్లుట్ల శ్రీశైలం, పింగళి అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి మోయిన్, కాసుల రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి

**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశా(స్వ), కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2019అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రోపెసర్ శ్రీనివాసరాజు అధ్యక్షత వహించగా కామర్స్ విభాగం అధిపతి డాక్టర్ సాలయ్య సమన్వయకర్తగా వ్యవహరించారు.ప్రధాన వక్తలుగా పాల్గొన్న ఏలే. వెంకటేశ్వర్లు వినియోగదారుల చట్టం 1986 నుండి 2019 వరకు జరిగిన పరిణామాలు మరియు చట్టంలో పొందుపర్చబడిన అంశాలు వివరించారు.జిల్లా వియోగదారుల సంఘం కన్వీనర్ గురవయ్య మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, వాటి పరిరక్షణ, హక్కులకు భంగం కలిగినపుడు పిర్యాదు చేయడం చట్టరీత్య సాధించుకోవడం గురించి వివరించారు.కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు వియోగదారుల హక్కుల చట్టంపై ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజు, డాక్టర్ శైలజ, నగేష్, గ్రంథాలయ శాఖ అధ్యాపకుడు డాక్టర్ సుంకరి రాజారామ్ పాల్గొన్నారు.




# నట్టల నివారణతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల

**ప్రజాపక్షం/బొమ్మలరామారం:** నట్టల నివారణ మందుతో మూగజీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని మండల పశు వైద్యాధికారి సునీత పేర్కొన్నారు. మండలంలో మర్యాల, మేడిపల్లి, హాజీపూర్, జలాల్పూర్ గ్రామంలో మంగళవారం నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధి కారి సునీత మాట్లాడుతూ 1714 గొర్రెలకు, 1192 మేకలకు నట్టల మందు తాగించినట్టు తెలిపారు. ఈ మందు ద్వారా మరణాలు తగ్గి, జీవాల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్యాల సర్పంచ్ సంగీ గణేష్, పశు సహాయక వైద్యాధికారి రేణుక, కురుమ సంఘం అధ్యక్షులు చీర గణేష్, మల్లేష్, బాలయ్య, బాల్ రాజ్, భారత్, వంశీ తదితర రైతులు పాల్గొన్నారు.

**భువనగిరిరూరల్:** భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో గోర్లకు నట్టల నివారణకు మందుల పంపిణి కార్యక్రమం మంగళవారం తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలంలో గొర్లను మోకలను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.ప్రత్యూష వెంటర్నటరీ, గ్రామ ఉపసర్పంచ్ రాసాల లింగ స్వామి యాదవ్, వార్డు మెంబర్స్ వల్లపు సతీష్ యాదవ్, రాసాల శరత్ యాదవ్, గొర్ల పెంపకదారులు వల్లపు కొండయ్య, రాసాల నర్సింహ, దండబోయిన నర్సింగరావు, వల్లపు పర్వతాలు, రాసాల వీరయ్య, గ్రామ నాయకులు రాసాల రాజు యాదవ్, రాసాల పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# డాన్‌బోస్కోలో ముందస్తు క్రిస్‌మస్ వేడుకలు

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలోని డా న్‌బోస్కో జూనియర్ కళాశాలలో మంగళవారం ముందస్తు క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా బిషప్ శ్రీ కె.దమన్ కుమార్ హాజరై మాట్లాడుతూ క్రిస్టమస్ పండుగ అంటే సంతోషాలకు నెలవు అని అన్నారు. ప్రజలు అందరూ శాంతి సౌభాగ్యాలతో అ ఆనందంగా జీవితాన్ని గడుపుటకు మానవులకు మార్గదర్శకత్వం చూపించడానికి జీసస్ మన మధ్యలో జన్మించాడని అన్నారు. క్రిస్టిమస్ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన 2026 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కళాశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపాల్ , అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.



# సాగర్ విద్యుత్ శాఖ ఎఇగా మాధవ చారి బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ గా ఎం. మాధవ చారి శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో మిర్యాలగూడ ఎంఆర్‌టీ విభాగంలో సబ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన ఆయన, పదోన్నతిపై సహాయక ఇంజనీర్ గా నాగార్జునసాగర్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఈ బదిలీపై వెళ్లడంతో ఖాళీ అయిన స్థానంలో మాధవ చారి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ, సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/దేవరకొండ:** బంగ్లాదేశ్‌లో ప్రతి నిత్యం హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ విశ్వ హిందూ పరిషత్ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఐబి నుండి కోర్టు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ ఎదుట బంగ్లాదేశ్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈసందర్భంగా విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి జూకురి సంపత్ వర్మ మాట్లాడుతూ బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులపై ప్రతినిత్యం దాడులు చేస్తున్న అక్కడి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇట్టి వ్యవహారంపై చర్యలు చేపట్టి అక్కడి మైనార్టీ హిందువులకు రక్షణ కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ గౌరవఅధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి గురుస్వామి, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు గుంటోజు రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ, నగర ఉపాధ్యక్షులు సంజీవ, లక్ష్మ ణ్, శ్యామ్ పాల్గొన్నారు.

# 26న గ్రామ గ్రామాన ఎర్రజెండాలను ఎగరవేయాలి

**ప్రజాపక్షం/డిండి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100ఏళ్ల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఆవిర్భావ వేడుకలు గ్రామ గ్రామాన సిపిఐ ఎర్రజెండాలను ఎగరవేయాలని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ 100 ఏళ్ల ఉత్సవాలను ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# కూరగాయలు బండ్ల పంపిణీ



**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూరు మండల కేంద్రంలో ఆలేరు నియోజకవర్గం బీర్ల యువసేన అధ్యక్షులు భాల్ద వెంకటేష్ (చంటి) తన స్వంత నిధులతో గ్రామంలో ప్రతినిత్యం వీధులలో తిరిగి కూరగాయలు అమ్ముకొని జీవనం సాగిస్తున్న పేదవారికి 5 కూరగాయల బండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుణి రఘునాథ రాజు, మాజీ వార్డు సభ్యులు భూమండ్ల మల్లేష్, నాయకులు దేవసాని శ్రీనివాస్, కొండ మహేష్, గండికోట పవన్, లబ్ధిదారులు వడేబోయిన భారతమ్మ, బల్ద ఎట్టెమ్మ, కొల్లూరి రాజమణి, కొల్లూరు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట సర్పంచ్ నరేందర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** బిజెపి బలపరిచిన సర్పంచి అభ్యర్థి చలిమేటి నరేందర్‌ను, ఉప సర్పంచ్ గేరి గంటి బాబు, వార్డు మెంబర్లను మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాంపేట మండలంలో బిజెపి సర్పంచులు గెలిచినందుకు వారందరినీ అభినందిస్తున్నానన్నారు. ఇదే విధంగా బిజెపి నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. అందరికీ అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పంజా విజయ్ కుమార్, మలగారి దుర్గయ్య, చలిమేటి శివ ప్రసాద్, జాల పోచయ్య, బట్ట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# శివనగర్‌లో జ్యోతిరావ్ పూలే విగ్రహ ఏర్పాటు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాల విద్యా ప్రాధాత మహాత్మ జ్యోతారావ్ పూలే విగ్రహాన్ని శివనగర్‌లో ఏర్పాటు చేస్తున్నామని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు చిర్ర రాజేష్ ఖన్నా కార్యదర్శి రేణుకుంట్ల శివ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖమంత్రులు కొండా సురేఖని కలువగా వారు సానుకూలంగా స్పందించి విగ్రహ ఏర్పాటులో తనవంతుగా అవసరమైన సహాయం చేస్తానని అన్నారు. మంత్రి కొండా సురేఖను కలిసిన వారిలో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ కమిటీ అధ్యక్షులు చిర్ర రాజేష్ ఖన్నా, కార్యదర్శి రేణుకుంట్ల శివ, 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ రాజేష్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు నరేందర్ మృతి

**ప్రజాపక్షం/భూపాలపల్లి;**జయశంకర్ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఆరెల్ల నరేందర్ గౌడ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. భూపాలపల్లికి చెందిన నరేందర్‌గౌడ్ గతంలో ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ, వి6 వెలుగు దిన పత్రికల్లో పని చేసిప్రస్తుతం నినాదం పత్రికలో కొనసాగుతున్నక్రమంలో అనారోగ్యం బారినపడి ఆసుపత్రికి వెళ్లగా పరీక్షలు నిర్వహించిన వైద్యులు బ్లడ్ క్యాన్సర్‌గా నిర్ధారించడంతో అప్పులు చేసి వైద్యం తీసుకుంటున్న క్రమంలో ఆరోగ్యం మరింత క్షీణించి ఆసుపత్రిలో మృతి చెందాడు.లక్షల రూపాయలు ఖర్చు చేసినా నరేందర్ మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి,నరేందర్ అంత్యక్రియలు బుధవారం భూపాలపల్లిలో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# కులమతాలకు అతీతంగా అందరికీ సమాన గౌరవం



**ప్రజాపక్షం/గణపురం:** ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రం లోని పూర్వపు నలంద ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి లుముఖ్యఅతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని కులమతాలకతీతంగా వారి మనోభావాలను గౌరవిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మైనార్టీలకు పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు అనంతరం పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను గజమాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా ఇంచార్జి మైనారిటీ సంక్షేమ అధికారి ఏ కుమారస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, పాస్టర్‌లు బల్గూరి సంపత్‌రావు, బల్గూరి సరస్వతి, బత్తుల రవీందర్ ఇంజపెల్లి ప్రభాకర్ పిలిప్, దావీదు, సంసోన్, అబ్రహం, రాజేష్, డేవిడ్ రాజ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళాకారుడు జీడికంటి శ్రీనివాస్‌కు అవార్డు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన జానపద కళాకారుడు జీడికంటి శ్రీనివాస్‌కు రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం హన్మకొండలో స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్యను మర్యాదపూర్వకంగా శ్రీనివాస్ గ్రామస్థులతో వెళ్లి కలవడం జరిగింది. శ్రీనివాస్‌ను మాజీ ఎమ్మెల్యే రాజయ్య శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వెల్ది గ్రామ ఉప సర్పంచ్ బాలరాజ్, గ్రామశాఖ అధ్యక్షుడు యాదగిరిగౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్‌డైరక్టర్ యాకస్వామిగౌడ్, గ్రామవార్డు సభ్యులు నాగరాజు, రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం దిశగా రైతులకు ప్రోత్సాహం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** సేంద్రీయ వ్యవసాయం వైపు శాస్త్రవేత్తలు రైతులను ప్రోత్సహించినపుడే వ్యవసాయం లాభ సాటిగా మారుతుందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే , మాజీ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని నిడిగొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ పత్తిసాగు, ఉత్పత్తి పెంచడానికి రైతులు, శాస్త్రవేత్తలతో కలిసి ఏర్పాటు చేసిన కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి సబ్సిడీలు, బోనస్‌లు, ఉచిత విద్యుత్, రైతు భరోసా వంటి పథకాలతో ఏడాదిలో ఒక ఎకరానికి రూ.20వేల వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయన్నారు. ఎరువులు, క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్దతుల ద్వారా వ్యవసాయం చేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయాధికారి పీవీ రమణ రెడ్డి, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాధవి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి అధికారి శ్రీధర్, అధికారులు వసంత, సుగుణ, చందన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, నిడిగొండ సర్పంచ్ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాలు విడుదలపై కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** విద్యార్థులకు ఉపకార వేతనాలు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో పాటు మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు ఎన్ఎస్‌యూఐ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టివాడ సురేష్ మాట్లాడుతూ, గత పాలకులు విద్యపై పూర్తిగా నిర్లక్ష్యం చేశారనీ అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ నుంచి మొదలుకొని స్కాలర్షిప్లు, హాస్టల్లో సౌకర్యాలు అన్ని మరిచిందనీ విమర్శించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి జిల్లాకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకువచ్చింది. చదువులో అందరికీ సమానత్వం ఉండాలని లక్ష్యంతో ఈ పాఠశాలలు తీసుకువచ్చింది అన్నారు. అంతేకాకుండా మొన్నటికి మొన్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ని కలిసి విద్య కోసం అధిక నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మన ఊరు మనబడి అనే పేరుతో నిధులు కేటాయించి ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో పాఠశాలలను దినదినం అభివృద్ధి చేస్తుందన్నారు. పోతర్ల ప్రేమ్ కుమార్, వినోద్, విజయభాస్కర్, సాత్విక్, రాజేందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సర్పంచ్‌లకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/తొర్రూరు:** మండలంలోని వివిధ గ్రామాల్లో ఎస్సీ, ఎస్సీ ఉప కులాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను తొర్రూరు మండల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ మంద యాకమల్లు మాదిగ, జిల్లా కార్యదర్శి బచ్చలి వెంకన్న మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో నూతన గ్రామ సర్పంచ్‌లుగా ఎన్నికైన సర్పంచ్‌లు బంగారు రమేశ్, విసంపల్లి కవిత బాల కృష్ణ, యనమల సావిత్రి శ్రీనివాస్, నకిరకంటి మాధవి సంపత్, ధర్మారపు మహేందర్, బందు శ్రీనివాస్, ఈనెపల్లి భద్రమ్మలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, రమేశ్ మాదిగ, శ్రీనాథ్, వినీత్, జీవన్, బిర్రు, పరమేశ్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** గొర్రెలు,మేకల పెంపకం దారులు సీజనల్ గా వచ్చే వ్యాధులను గుర్తించి వెటర్నరీ డాక్టర్‌లను సంప్రదించి తగు జాగ్రత్తులు తీసుకోవాలని మిట్టపల్లి సర్పంచ్ చింతల శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో గొర్రెలు,మేకలకు అధికారులతో కలిసి ఆయన నట్టల మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పులను బట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,డాక్టర్ సలహాలు,సూచనలు పాటించాలని తెలిపారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్‌ను గ్రామ రైతులు శాలువాతో సన్మానించారు. ఉపసర్పంచ్ మమత కిషన్, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# బసవేశ్వరుడి బోధనలు ఆదర్శం

**ప్రజాపక్షం/హనుమకొండ :** మహాత్మ బసవేశ్వరుడి బొదనలు సమాజానికి ఆదర్శం కావాలని హనుమకొండ జిల్లా వీరశైవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పి. వీరసోమయ్య అన్నారు.. సోమవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో వీరశైవ యువజన, మహిళా విభాగాలకు ఎన్నికలు నిర్వహించారు. సంఘం జిల్లా నాయకులు గుండవరపు విధుమౌళి,ఉప్పు భాస్కర్ రావు,శైలేష్, పర్యవేక్షణ లో జరిగిన ఈ ఎన్నికల్లో యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఉప్పు శివకుమార్ (సునీల్ )వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉప్పు ఆశిష్, ఉపాధ్యక్షులుగా రాకేష్, టీ. ధనుష్,ప్రధాన కార్యదర్శిగా కొలగాని సాయి, కోశాధికారిగా రాచర్ల సాయి,సంయుక్త కార్యదర్శులుగా వి. ఉదయకుమార్, మనోజ్,ప్రచార కార్యదర్శిగా వి. మల్లికార్జున్,కార్యవర్గ సభ్యులుగా డి. రాకేష్,పున్నంచందర్,వంశీ,శ్రవణ్, శ్రీకర్ లు ఎన్నికయ్యారు.అలాగే మహిళా కమిటీ అధ్యక్షురాలిగా బాణాల శ్రీగౌరి,ఉపాధ్యక్షులుగా కొలగాని శోభ, వి. సమత,ప్రధాణ కార్యదర్శిగా సాయం ఉష,కోశాధికారిగా ఉప్పు సాధన,ప్రచార కార్యదర్శిగా ఉప్పు రజిత,సంయుక్త కార్యదర్శిగా దుర్గం అనిత,కార్యవర్గ సభ్యులుగా శ్రీలత, భాగ్యలక్ష్మి ,లావణ్య,పి. నిర్మల, సుహాసిని,క్రిష్ణవేణి,లు ఎన్నికయ్యారు.

# వీధిలైట్ల కోసం రూ.10వేల చెక్కు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని చెన్నూరు గ్రామంలో వీఆర్ ట్రస్ట్ చైర్మన్ మొలుగూరి ఉమారాణి యాకయ్యలు గ్రామాభివృద్ధి పట్ల తమ సేవాభావాన్ని చాటారు. వీధిలైట్ల ఏర్పాటు కోసం రూ.10వేల చెక్కును నూతనంగా పదవి ప్రమాణ స్వీకారం చేసిన గ్రామ సర్పంచ్ కారుపోతుల శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే తమ ట్రస్ట్ లక్ష్యమని, మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా వీధిలైట్ల ఏర్పాటు ఎంతో అవసరమని చెప్పారు. భవిష్యత్తులో కూడా చెన్నూరు గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు వీఆర్ ట్రస్ట్ సిద్దంగా ఉంటుందన్నారు.

# బాధిత కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/ తొర్రూరు :** మండలంలోని అమ్మాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాగి తిరుమలాచారి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముద్దం సునీతా వీరారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపదా వచ్చినా అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తూరు రమేశ్, పాక యాకయ్య, మార్క శ్రీనివాస్, బాధిత కుటుంబ సభ్యులు రాగి రాంబాబు తదితరులు ఉన్నారు.

# నేడు అర్చక ఉద్యోగుల సదస్సు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నేడు నల్గొండలో జరిగే ఉమ్మడి నల్గొండ అర్చక ఉద్యోగుల సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ దేవాలయంలో అర్చక ఉద్యోగులు కానీ వేతన చెల్లింపులలో నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. అర్చక ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఒకే శాఖ ఒకే వేతన విధానం ఉండాలన్నారు. అర్చకుల సమస్యలను పరిష్కరించాలన్నారు.